# ద్వితీయోపదేశ కాండము 25వ అధ్యాయము

## నానావిధమయిన కట్టడలు

1 మనుష్యులకు వివాదము కలిగి న్యాయసభకు వచ్చునప్పుడు న్యాయాధిపతులు విమర్శించి నీతిమంతుని నీతిమంతుడనియు
దోషిని దోషియనియు తీర్పు తీర్చవలెను. 2 దోషి శిక్షకు పాత్రుడుగా కనబడిన యెడల న్యాయాధిపతి వాని పండుకొనబెట్టి వాని నేరము
కొలది దెబ్బలు లెక్కపెట్టి తన యెదుట వాని కొట్టింపవలెను. 3 నలువది దెబ్బలు కొట్టింపవచ్చును అంతకు మించికూడదు. వీటికంటే
విస్తారమైన దెబ్బలు కొట్టించినయెడల నీ సహోదరుడు నీ దృష్టికి నీచుడుగా కనబడునేమో. 4 నూర్చెడియెద్దు మూతికి చిక్కము వేయ
కూడదు. 5 సహోదరులు కూడి నివసించుచుండగా వారిలో ఒకడు సంతానములేక చనిపోయినయెడల చనిపోయిన వాని భార్య అన్యుని
పెండ్లిచేసికొనకూడదు; ఆమె పెనిమిటి సహోదరుడు ఆమె యొద్దకు పోయి ఆమెను పెండ్లిచేసికొని తన సహోదరునికి మారుగా ఆమె
యెడల భర్త ధర్మము జరుపవలెను. 6 చనిపోయిన సహోదరుని పేరు ఇశ్రాయేలీయులలోనుండి తుడిచి వేయబడకుండునట్లు ఆమె కను
జ్యేష్ఠకుమారుడు చనిపోయిన సహోదరునికి వారసుడుగా ఉండవలెను. 7 అతడు తన సహోదరుని భార్యను పరిగ్రహింప నొల్లనియెడల
వాని సహోదరుని భార్య పట్టణపు గవినికి, అనగా పెద్దలయొద్దకు, పోయి – నా పెనిమిటి సహోదరుడు ఇశ్రాయేలీయులలో తన
సహోదరునికి పేరు స్థాపింపనని చెప్పి దేవరధర్మము చేయనొల్లడని తెలుపుకొనవలెను. 8 అప్పుడు అతని యూరి పెద్దలు అతని పిలిపించి
అతనితో మాటలాడిన తరువాత అతడు నిలువబడి – ఆమెను పరిగ్రహించుటకు నా కిష్టము లేదనినయెడల అతని సహోదరుని భార్య
9 ఆపెద్దలు చూచుచుండగా, అతని దాపున పోయి అతని కాలినుండి చెప్పు ఊడదీసి అతని ముఖము నెదుట ఉమ్మివేసి – తన
సహోదరుని యిల్లు నిలుపని మనుష్యునికి ఈలాగు చేయబడునని చెప్పవలెను. 10 అప్పుడు ఇశ్రాయేలీయులలో చెప్పు ఊడదీసిన
వాని యిల్లని వానికి పేరు పెట్టబడును. 11 మనుష్యులు ఒకనితో నొకడు పోట్లాడుచుండగా వారిలో ఒకని భార్యవాని కొట్టుచున్నవాని
చేతిలో నుండి తన పెనిమిటిని విడిపించుటకు వచ్చి చెయ్యిచాచి వాని మానము పట్టుకొనినయెడల ఆమె చేతిని ఛేదింపవలెను.
12 నీ కన్ను కటాక్షింపకూడదు. 13 హెచ్చు తగ్గులుగల వేరు వేరు తూనికె రాళ్లు నీ సంచిలో నుంచుకొనకూడదు. 14 హెచ్చు
తగ్గులుగల వేరు వేరు తూములు నీ యింట ఉంచుకొనకూడదు. 15 నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశములో నీవు దీర్ఘాయు
ష్మంతుడవగునట్లు తక్కువనికాని న్యాయమైన తూనికెరాళ్లు నీవు ఉంచుకొనవలెను. తక్కువదిగాని న్యాయమైన తూము నీకు ఉండవలెను.
16 అలాగు చేయని ప్రతివాడును, అనగా అన్యాయము చేయు ప్రతివాడును నీ దేవుడైన యెహోవాకు హేయుడు. 17 మీరు ఐగుప్తులో
నుండి వచ్చుచుండగా మార్గమున అమాలేకీయులు నీకు చేసినదానిని జ్ఞాపకము చేసికొనుము. అతడు దేవునికి భయపడక మార్గమున
నీకెదురుగా వచ్చి 18 నీవు ప్రయాసపడి అలసియున్నప్పుడు నీవారిలో నీ వెనుక నున్న బలహీనుల నందరిని హతము చేసెను.
19 కాబట్టి నీవు స్వాధీనపరచుకొనునట్లు నీ దేవుడైన యెహోవా స్వాస్థ్యముగా నీకిచ్చుచున్న దేశములో చుట్టుపట్లనున్న నీ సమస్త
శత్రువులను లేకుండచేసి, నీ దేవుడైన యెహోవా నీకు విశ్రాంతి దయచేసిన తరువాత ఆకాశము క్రింద నుండి అమాలేకీయుల పేరు
తుడిచివేయవలెను. ఇది మరచిపోవద్దు.

**Deuteronomy 25 :** ***Justify the righteous, and condemn the wicked.*** 25:1 If there be a controversy
between men, and they come unto judgment, that *the judges* may judge them; then they shall justify the righteous, and condemn
the wicked. 25:2 And it shall be, if the wicked man *be* worthy to be beaten, that the judge shall cause him to lie down, and to be
beaten before his face, according to his fault, by a certain number. 25:3 Forty stripes he may give him, *and* not exceed: lest, *if* he
should exceed, and beat him above these with many stripes, then thy brother should seem vile unto thee. 25:4 Thou shalt not
muzzle the ox when he treadeth out *the corn.* 25:5 If brethren dwell together, and one of them die, and have no child, the wife of
the dead shall not marry without unto a stranger: her husband's brother shall go in unto her, and take her to him to wife, and
perform the duty of an husband's brother unto her. 25:6 And it shall be, *that* the firstborn which she beareth shall succeed in the
name of his brother *which is* dead, that his name be not put out of Israel. 25:7 And if the man like not to take his brother's wife,
then let his brother's wife go up to the gate unto the elders, and say, My husband's brother refuseth to raise up unto his brother a
name in Israel, he will not perform the duty of my husband's brother. 25:8 Then the elders of his city shall call him, and speak
unto him: and *if* he stand *to it,* and say, I like not to take her; 25:9 Then shall his brother's wife come unto him in the presence of
the elders, and loose his shoe from off his foot, and spit in his face, and shall answer and say, So shall it be done unto that man
that will not build up his brother's house. 25:10 And his name shall be called in Israel, The house of him that hath his shoe
loosed. 25:11 When men strive together one with another, and the wife of the one draweth near for to deliver her husband out of
the hand of him that smiteth him, and putteth forth her hand, and taketh him by the secrets: 25:12 Then thou shalt cut off her
hand, thine eye shall not pity *her.* 25:13 Thou shalt not have in thy bag divers weights, a great and a small. 25:14 Thou shalt not
have in thine house divers measures, a great and a small. 25:15 *But* thou shalt have a perfect and just weight, a perfect and just
measure shalt thou have: that thy days may be lengthened in the land which the LORD thy God giveth thee. 25:16 For all that do
such things, *and* all that do unrighteously, *are* an abomination unto the LORD thy God. 25:17 Remember what Amalek did unto
thee by the way, when ye were come forth out of Egypt; 25:18 How he met thee by the way, and smote the hindmost of thee,

*even* all *that were* feeble behind thee, when thou *wast* faint and weary; and he feared not God. 25:19 Therefore it shall be, when the LORD thy God hath given thee rest from all thine enemies round about, in the land which the LORD thy God giveth thee *for* an inheritance to possess it, *that* thou shalt blot out the remembrance of Amalek from under heaven; thou shalt not forget *it.*